

ఆనందాల 'గృహజ్యోతి'
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్లలోపు వాడుకున్న వినియోగదారులకు జీరో బిల్లులు జారీ అయ్యాయి. - 8లో▸



'ఇంటర్ స్పాట్' బహిష్కరణ
చీఫ్ ఎగ్జామినర్లుగా తమను నియమించడం లేదని నిరసిస్తూ మోడల్ స్కూల్ అధ్యాపకులు ఆందోళన చేశారు. - 8లో▸

గరిష్టం/కనిష్టం
$36^0/23^0$

వాతావరణం
జిల్లాలో ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. రాత్రి చల్ల గాలులు వీస్తాయి.



ఇక.. దూకుడు..!

మోగిన ఎన్నికల నగారా.. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- ఏప్రిల్ 18న నోటిఫికేషన్..25 వరకు నామినేషన్లు
- మే 13న పోలింగ్.
- ఉమ్మడి జిల్లా పరిధిలో రెండు పార్లమెంట్ స్థానాలు
- మొత్తంగా 33.43 లక్షల మంది ఓటర్లు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్



సాక్షిప్రతినిధి, వరంగల్:

అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ రానే వచ్చింది. మే 13న వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక ప్రధాన రాజకీయ పార్టీలు తమతమ అభ్యర్థులను బరిలో నిలిపి దూకుడుగా ముందుకు సాగనున్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు ఎప్పుడైనా నోటిఫికేషన్ రావొచ్చన్న సంకేతాలతో ఉమ్మడి వరంగల్‌లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అధికారులు ఓటర్ల నమోదు ప్రక్రియ ఇప్పటికే పూర్తి చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల) పరిశీలన, ఓటర్ల సౌకర్యాల కల్పనపై పోలింగ్ కేంద్రాల తనిఖీలు నిర్వహించారు. రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లోని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి ఆమేరకు ఏర్పాట్లు చేశారు. కాగా.. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఎన్నికల షెడ్యూల్ శనివారం విడుదల కాగా.. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

రెండు 'పార్లమెంట్'లకు షెడ్యూల్ ఇలా..

వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో అధికారులు ఇటీవల విడుదల చేసిన జాబితా ప్రకారం మొత్తం ఓటర్ల సంఖ్య 33,42,746గా ఉంది. వరంగల్ ఎంపీ పరిధిలో 18,16,609 మంది ఉండగా, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 15,26,137 మంది ఓటర్లున్నారు. వీరి కోసం వరంగల్‌లో 1,893 పోలింగ్ కేంద్రాలు, మహబూబాబాద్ పరిధిలో 1,783 కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు దివ్యాంగులు ఓటేసేందుకు వెసులుబాటు, ప్రత్యేక సదుపాయాలను కల్పించారు. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండగా.. రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో అదే రోజు నుంచి 25 వరకు నామినేషన్లు స్వీకరించి 26వ తేదీ వరకు పరిశీలించి పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారు. మే 13న పోలింగ్ జరగనుండగా.. ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణ నుంచి పోలింగ్ జరిగే ఒక్కరోజు ముందే ప్రచారానికి తెరపడనుండగా.. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 12 రోజుల పాటు ప్రచారం నిర్వహించే అవకాశం ఉంది.

ప్రచారానికి రంగం సిద్ధం

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తించేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. బీఆర్‌ఎస్ నేతలే లక్ష్యంగా ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు గాలం వేస్తుండగా.. శనివారం ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఆ వేగం మరింత పెరిగింది. అయితే కీలక నేతలు చేజారకుండా ఆయా పార్టీల అధిష్టానాలు బుజ్జగింపులు కొనసాగిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం కోసం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు పోరిక బలరాం నాయక్, అజ్మీరా సీతారాం నాయక్, మాలోతు కవితలను అభ్యర్థులుగా ప్రకటించగా... వరంగల్‌కు బీఆర్‌ఎస్ పార్టీ మాత్రమే తమ అభ్యర్థిగా కడియం కావ్యను ఖరారు చేసింది. కాంగ్రెస్, బీజేపీలు సైతం త్వరలోనే అభ్యర్థులను ప్రకటించేందుకు నియోజకవర్గాల నేతలతో సమాలోచనలు చేస్తున్నాయని, రెండు మూడ్రోజుల్లో కొలిక్కివస్తాయని ఆయా పార్టీల నాయకులు చెబుతున్నారు.

తనిఖీలు షురూ..

- బార్డర్ చెక్‌పోస్టు ప్రారంభం



కాళేశ్వరంలో బార్డర్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేపడుతున్న పోలీసులు

కాళేశ్వరం: ఎన్నికల కోడ్ రావడంతో తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దుల్లోని కాళేశ్వరం వద్ద అంతర్రాష్ట వంతెన సమీపంలో బార్డర్ చెక్‌పోస్టును పోలీసులు ప్రారంభించారు. సీఐ రాజేశ్వర్‌రావు, కాళేశ్వరం ఎస్సై భవానిసేన్ ఆధ్వర్యంలో తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి వచ్చి వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఎస్సై మాట్లాడుతూ డబ్బు, మద్యం, మత్తుపదార్థాలు, ఓటర్లను ప్రలోబపెట్టే ఉచితాలను అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు చేపడుతామన్నారు. వాహనాలు సీజ్‌చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు రాత్రి, పగలు తనిఖీలు ఉంటాయన్నారు.

లోక్ సభ స్థానం-వరంగల్ (ఎస్సీ)				
నియోజకవర్గం (అసెంబ్లీ)	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	మహిళలు	ఇతరులు
స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ)	290	1,24,669	1,27,948	01
పాలకుర్తి	294	1,26,261	1,28,533	13
పరకాల	239	1,08,159	1,14,105	02
వరంగల్ పశ్చిమ	245	1,38,673	1,43,111	14
వరంగల్ తూర్పు	230	1,24,733	1,31,435	339
వర్ధన్నపేట(ఎస్సీ)	278	1,33,541	1,38,520	17
భూపాలపల్లి	317	1,36,640	1,39,889	06
మొత్తం	1,893	8,92,676	9,23,541	392

లోక్ సభ స్థానం మహబూబాబాద్ (ఎస్టీ)				
నియోజకవర్గం (అసెంబ్లీ)	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	మహిళలు	ఇతరులు
డోర్నకల్(ఎస్టీ)	256	1,09,140	1,13,244	07
మహబూబాబాద్ (ఎస్టీ)	283	1,26,417	1,31,382	46
నర్సంపేట	283	1,14,971	1,20,024	09
ములుగు(ఎస్టీ)	303	1,13,262	1,18,594	27
పినపాక(ఎస్టీ)	241	99,525	1,03,189	05
ఇల్లెందు(ఎస్టీ)	241	1,09,699	1,14,704	04
భద్రాచలం(ఎస్టీ)	176	72,702	79,179	07
మొత్తం	1,783	7,45,716	7,80,316	105

న్యూస్‌రీల్

పోలీస్‌స్టేషన్ తనిఖీ



డోర్నకల్: డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఎస్పీ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. క్రైం నమోదు వివరాలతో పాటు ఇతర అంశాల గురించి చర్చించారు. స్టేషన్ పరిధితో పాటు పలు అంశాలను డోర్నకల్ సీఐ బి.ఉపేందర్‌రావు ఎస్పీకి వివరించారు. అనంతరం ఉయ్యాలవాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఎన్నికల సమయంలో శాంతభద్రతల కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు.

ఫలితాలను త్వరగా వెల్లడించాలి

డీఎంహెచ్‌ఓ కళావతిభాయి



నెహ్రూసెంటర్: జిల్లాలోని పీహెచ్‌సీల నుంచి వచ్చే రక్త పరీక్షల శాంపిల్స్‌ను పరీక్షించి త్వరగా ఫలితాలను వెల్లడించి మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతిభాయి సూచించారు. జిల్లా కేంద్రంలోని వ్యాక్సిన్ స్టోర్‌రూం, డిస్ట్రిక్ ఎర్లీ ఇంటర్వేన్షన్ సెంటర్, టీహబ్‌ను శనివారం డీఎంహెచ్‌ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల పంపిణీ పూర్తి చేయాలని, డైక్ సెంటర్‌కు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీష, డీపీహెచ్‌ఎన్‌ఓ మంగమ్మ, డీపీఓ రుక్ముద్దీన్, ఫార్మసిస్టు రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

26న వైస్ చైర్మన్ ఎన్నిక

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం, ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారధి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆదివాసీలను అణచివేసే కుట్ర



కొత్తగూడ: ఆదివాసీలను రాజకీయంగా అణచివేసేందుకు కుట్ర జరుగుతుందని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్‌కుమార్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన మూడు పార్టీలు మహబూబాబాద్ ఎంపీ స్థానానికి లంబాడ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం అందుకు నిదర్శమన్నారు. ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి తుడుందెబ్బ తరఫున మహబూబాబాద్ ఎంపీ స్థానంలో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తమ హక్కులను కాపాడుకుంటూ తమతో మమేకం అయి జీవిస్తున్న దళిత, బహుజనులను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామన్నారు. రానున్న ఎన్నికల్లో ఆదివాసీలు ఐక్యంగా తమ అభ్యర్థిని గెలుపించుకోవాలన్నారు. తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పాల్గొన్నారు.

మహబూబాబాద్ టీపీఓగా సుష్మ

నెహ్రూసెంటర్: వరంగల్ కార్పొరేషన్‌లో టీపీఓగా విధులు నిర్వహిస్తున్న సుష్మను మహబూబాబాద్ మున్సిపాలిటీ టీపీఓగా బదిలీ చేస్తూ మున్సిపల్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి దేవేందర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ టీపీఓగా విధులు నిర్వహిస్తున్న నవీన్‌ను కొత్తగూడెం మున్సిపాలిటీకి బదిలీ చేశారు.

కోర్టులను సద్వినియోగం చేసుకోవాలి



ఏసీబీ ప్రత్యేక కోర్టు ప్రారంభ అనంతరం కార్యకలాపాలు నిర్వహించిన ఇన్‌చార్జ్ జిల్లా జడ్జి జి.ప్రేమలత, చిత్రంలో రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే, న్యాయమూర్తులు

వరంగల్‌లో ఏసీబీ ప్రత్యేక కోర్టుతోపాటు హనుమకొండ జిల్లాకు సబ్ కోర్టు, ఉభయ జిల్లాలకు ఈ–సేవా కేంద్రం, పూర్వ రికార్డుల భద్రపర్చడం కోసం డిజిటలైజేషన్ కేంద్రాన్ని రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి.వినోద్‌కుమార్, జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ ఎస్.రాజేశ్వర్‌రావు, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కె.రాధాదేవి, ఎం.కృష్ణమూర్తి పాల్గొన్నారు. కోర్టులను సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదులను కోరారు.

– వరంగల్ లీగల్

- వివరాలు 8లో▸

మార్పు రావాలి.. కనువిప్పు కలగాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్
- జాతీయ లోక్ అదాలత్‌లో 3,323 కేసుల పరిష్కారం



మాట్లాడుతున్న జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్

మహబూబాబాద్ రూరల్: మనలో మార్పు రావాలని, కనువిప్పు కలగాలని అప్పుడే ఎలాంటి రాగద్వేషాలు ఉండవని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా కోర్టు భవనాల సముదాయం ప్రాంగణంలో శనివారం నిర్వహించగా ఇరు వర్గాల సమక్షంలో 3,323 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ మాట్లాడుతూ కేసుల్లో రాజీపడటం ద్వారా ఆదర్శంగా నిలవాలని, ఎదుటివారితో కూడా రాజీమార్గాన్ని అనుసరించమని చెప్పాలన్నారు. వాహనదారులు సకాలంలో ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ సి.సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, జిల్లా కోర్టు పీపీ చిలుకమారి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, ఏజీపీ భువనగిరి ఆనంద్‌కుమార్ గుప్త, న్యాయవాదులు పాల్గొన్నారు. జిల్లా కోర్టులో 8 కేసులను పరిష్కరించగా బాధితులకు రు.42.25 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1,150, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1,720, తొర్రూరు సివిల్ జడ్జి కోర్టులో 444, జిల్లా లీగల్ సర్వీసెస్ పరిధిలో 45 కేసులను పరిష్కరించారు.

భక్తిశ్రద్ధలతో పుష్పోత్సవం





భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఉత్సవమూర్తులు, పవళింపు సేవలో పాలొన్న భక్తులు

కురవి: భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో పుష్పోత్సవం (పవళింపు సేవ) కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఉత్సవమూర్తులను అధిష్టింప చేసి గణపతి, గౌరీ పూజ, పుణ్యాహవాచనము నిర్వహించి పుష్పోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అందంగా పూలతో అలంకరించిన ఊయల వద్దకు మేళతాళాల నడుమ ఉత్సవమూర్తులను తోడ్కొని వెళ్లి పవళింపు సేవలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యనారాయణ, ధర్మకర్త బాలగాని శ్రీనివాస్, అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, దూసకంటి విజయ్, పుణ్యమూర్తి, విజయ్, అభిలాష్, తేజ, శివ, వేద పండితులు బాలకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి




వీసీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, తదితరులు

నెహ్రూసెంటర్: లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల నిర్వాహణకు అధికారులు సిద్ధంగా ఉండాలని చీఫ్ ఎలక్షన్ అధికారి వికాస్‌రాజ్, డీజీపీ రవిగుప్త సూచించారు. ఎన్నికలు జరగనున్న తరుణంలో ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో తీసుకోవాల్సిన ఎన్నికల విధులపై హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ శనివారం నిర్వహించారు. ఈ మేరకు ఎన్నికల్లో చేపట్టాల్సిన విధులు, తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల నియమావళి మేరకు ఎలాంటి జాప్యం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించేలా సంబంధిత జిల్లా అధికారులను సిద్ధంగా ఉండాలని ఆదేశించామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పబ్లిక్ మీటింగ్ అనుమతులు, ఖర్చుల కమిటీ, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, సీజింగ్ కమిటీ, చెక్‌పోస్టుల ఏర్పాటు నిర్వాహణ, పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు, ఇతర ఎన్నికల నిర్వాహణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టొప్పో, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, ఆర్డీఓలు అలివేలు, నరసింహారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

నేను చేసిన పనులే గెలిపిస్తాయి

- బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న అజ్మీరా సీతారాంనాయక్

మహబూబాబాద్ అర్బన్: గతంలో మహబూబాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో చేసిన పనులే మరోసారి నా విజయానికి దారులు వేస్తాయని మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం మొదటిసారి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా అజ్మీర సీతారాం నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం నేను చేసిన పోరాటం, త్యాగంతోనే బీఆర్‌ఎస్ తనను గుర్తించి నాడు ఎంపీగా అవకాశం ఇచ్చారన్నారు. పార్లమెంట్‌లో అనేకసార్లు మానుకోట సమస్యలపై మాట్లాడనని, సమస్యలను మోదీ దృష్టికి తీసుకెళ్లడంతో తనకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. బీఆర్‌ఎస్‌లో ఎంతగానో కష్టపడ్డానని, గుర్తింపు లభించకపోవడం బాధాకరమన్నారు. అఆలు రాని వారిని, పార్టీ కొరకు పనిచేయని వారికి మంత్రుల పదవులు కట్టబెట్టారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు, శశివర్ధన్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, భూక్య సంగీత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో వర్గపోరు

బీజేపీ పార్టీలోని వర్గపోరు మరోసారి బట్టబలైంది. మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా అజ్మీర సీతారాంనాయక్‌ను అధిష్టానం ప్రకటించడంతో మొదటిసారిగా మానుకోటలో ప్రెస్‌మీట్‌ను పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేశారు. దీంతో సమావేశానికి చేరుకున్న ఎంపీ అభ్యర్థి ఎదుటే తాజా, మాజీ నాయకులు నిరసనకు దిగారు. ఎవరిని సంప్రదించకుండా రాత్రికిరాత్రే మండల, జిల్లా బాధ్యతల నుంచి తప్పించి కొత్తవారిని నియమించడంపై మాజీలు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరగదని సీతారాం నాయక్ తెలపడంతో గొడవ సద్దుమనిగింది.

విద్యార్థుల ఆత్మబలిదానంతోనే..

మరిపెడ: విద్యార్థుల ఆత్మ బలిదానంతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని బీజేపీ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాంనాయక్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.

నేను కొట్టినట్లు చేస్తా.. నువ్వు ఏడ్చినట్టు చెయ్యి..

- కవిత అరెస్ట్‌పై బీజేపీ, బీఆర్‌ఎస్ దొంగాట
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి, పక్కన ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్



సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు


సాక్షి, మహబూబాబాద్/మహబూబాబాద్ రూరల్: నేను కొట్టినట్లు చేస్తా.. నువ్వు ఏడ్చినట్లు చెయ్యి.. అన్న విధంగా బీజేపీ, బీఆర్‌ఎస్‌లు దొంగాట ఆడి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇస్తున్న మద్దతు చూసి బీజేపీ, బీఆర్‌ఎస్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. ఒకవేళ కేంద్రానికి కవితను అరెస్టు చేయాలని ఆలోచన ఉంటే ఏడాది క్రితం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 17 స్థానాల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ ప్రాంతంలో 17లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు.మార్పు కావాలి ఇందిరమ్మ రాజ్యం రావాలని రాష్ట్రంలోని ప్రజలందరూ కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారన్నారు. ప్రజల కష్ట ఫలితమే తమ పదవులని, పదవులు ఉంటాయి పోతాయి కానీ చెప్పిన మాట మీద నిలబడే ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను మానుకోటలో 75 వేల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ తేజావత్ రాంచంద్రునాయక్, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా, జెడ్పీటీసీ ఝాన్సీ, రాష్ట్ర మహిళా నాయకురాలు విజయ భాయి, వివిధ మండల పార్టీల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, గొల్లపెల్లి ప్రభాకర్, చిట్టెం వెంకన్న, అల్లం నాగేశ్వర్‌రావు, కురెల్లి సతీష్, యదళ్ళ యాదవరెడ్డి, కత్తి స్వామి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

కేసముద్రం: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శనివారం మండలంలోని తాళ్లపూసపల్లిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్వల మోడల్ స్కూల్‌లో సీడీఎఫ్ నిధులు రూ.15లక్షలతో నిర్మించనున్న కిచెన్‌షెడ్, డైనింగ్‌హాల్, తాగునీటి సౌకర్యం పనులకు, అమీనాపురంలో సీడీఎఫ్ నిధులు రూ.10లక్షలతో నిర్మించనున్న మండల అంబేడ్కర్ భవననిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వం పేదల కష్టాలను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు గంట సంజీవరెడ్డి, గుగులోతు దస్రూనాయక్, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికం



ధర్నా నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

నెహ్రూసెంటర్: ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికమని, ఎన్నికల్లో లబ్ధి కోసమే బీజేపీ అరెస్ట్ చేసిందని అరెస్ట్‌ను ఖండిస్తున్నామని మహబూబాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. కవిత అరెస్ట్‌కు నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కేంద్రంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పార్లమెంట్ ఎన్నికల ముందు అరెస్టులు చేసి కేసీఆర్ కుటుంబాన్ని అబాసు పాలు చేసేందుకు బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. ఆమె అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర ఉందని, దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎండీ.ఫరీద్, తేళ్ల శ్రీనివాస్, లూనావత్ అశోక్, ముత్యం వెంకన్న, దాసరి రావీష్, భూక్య సునీత, మంగళంపల్లి రాజ్‌కుమార్, మందుల రఘు, కత్తుల ఎలేందర్, మహేష్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెహ్రూసెంటర్: విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతు కారణంగా నేడు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బజారులో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ నవ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నామినేటెడ్‌ పదవుల్లో ఉమ్మడి జిల్లా నేతలకు చోటు

- నలుగురికి కీలక కార్పొరేషన్లు
- 'కుడా' చైర్మన్‌గా ఇనుగాల వెంకట్రాంరెడ్డి
- జంగా, ప్రకాశ్‌రెడ్డి, బెల్లయ్య నాయక్‌లకు స్టేట్‌ పదవులు



వెంకట్రాంరెడ్డి రాఘవరెడ్డి ప్రకాశ్‌ రెడ్డి



బెల్లయ్యనాయక్‌

సాక్షిప్రతినిధి, వరంగల్‌: కాంగ్రెస్‌ పార్టీ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో నామినేటెడ్‌ పదవుల భర్తీకి శ్రీకారం చుట్టింది. ఒకేసారి 37 రాష్ట్రస్థాయి కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించగా అందులో ఉమ్మడి జిల్లా నేతలు నలుగురికి చోటు లభించింది. హనుమకొండ జిల్లా పరకాల అసెంబ్లీ టికెట్‌ రేసు నుంచి తప్పుకుని అక్కడ కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన అసెంబ్లీ ఇన్‌చార్జ్‌ ఇనుగాల వెంకట్రాంరెడ్డిని కాకతీయ అర్బన్‌ డెవలప్‌మెంట్‌ అథారిటీ (కుడా) చైర్మన్‌గా, జనగామ జిల్లా కాంగ్రెస్‌ పార్టీ మాజీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డిని తెలంగాణ కోఆపరేటివ్‌ ఆయిల్‌ సీడ్స్‌ గ్రోయర్స్‌ ఫెడరేషన్‌ చైర్మన్‌గా నియమించారు. అదే విధంగా మహబూబాబాద్‌ అసెంబ్లీ నుంచి టికెట్‌ ఆశించి అధిష్టానం సూచన మేరకు వెనక్కి తగ్గిన ఆదివాసీ సంఘ నేత బెల్లయ్యనాయక్‌కు టీజీ గిరిజన కోఆపరేటివ్‌ ఫైనాన్స్‌ డెవలప్మెంట్‌ కార్పొరేషన్‌ ఇచ్చారు. కాంగ్రెస్‌ జయశంకర్‌ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డిని రాష్ట్ర ట్రేడ్‌ ప్రమోషన్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌గా నియమించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే, ములుగు జిల్లాతో సంబంధం ఉన్న పొదెం వీరయ్యకు తెలంగాణ ఫారెస్ట్‌ డెవలప్మెంట్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ పదవి ఇచ్చారు.

కోళ్ల దాణా మిషన్‌లో పడి బాలుడు మృతి

వేలేరు: కోళ్లదాణా మిషన్‌లో పడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని మద్దెలగూడెంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని మహాలక్ష్మి కోళ్లఫారంలో బిహార్‌కు చెందిన దిలీప్‌ పాశ్వాన్‌ కుటుంబం సంవత్సరం నుంచి పనిచేస్తోంది. ఈ కుటుంబం కోళ్లఫారం పక్కన ఉన్న రూమ్‌లో నివాసం ఉంటోంది. దిలీప్‌ పాశ్వాన్‌, రాధా పాశ్వాన్‌ దంపతులకు ఐదుగురు కుమారులు. దిలీప్‌ పాశ్వాన్‌ రోజువారి పనిలో భాగంగా శుక్రవారం సాయంత్రం తన నాలుగో కుమారుడు అభిరాజ్‌(3)ను తన వెంట తీసుకెళ్లాడు. ఈ క్రమంలో అభిరాజ్‌ను దాణా మిషన్‌ పక్కన కూర్చోబెట్టి కోళ్లకు ఆహారం వేయడానికి వెళ్లాడు. తిరిగి వచ్చి చూడగా అభిరాజ్‌ కనిపించలేదు. వెంటనే రూమ్‌కెళ్లి భార్యను అడగగా రాలేదని చెప్పింది. దీంతో దంపతులు కోళ్లఫారం మొ త్తం వెతికారు. చివరకు కోళ్ల దాణా మిషన్‌లో చూడగా అభిరాజ్‌ మృతి చెంది ఉన్నాడు. ఈ ఘటనలో భర్త పాశ్వాన్‌ నిర్లక్ష్యం కారణంగానే తన కు మారుడు మృతి చెందాడని రాధా శనివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేలేరు ఎస్సై హరిత తెలిపారు.



ఆనందాల 'గృహజ్యోతి'

అర్హులకు జీరో బిల్లులు జారీ

- ఉమ్మడి వరంగల్‌ జిల్లాలో మొత్తం 12,03,156 మంది గృహ వినియోగదారులు
- అర్హత సాధించిన సర్వీస్‌లు 4,50,923
- జారీ చేసిన బిల్లులు 4,47,729
- జీరో బిల్లులు 4,37,008
- అర్హులైనా జీరో బిల్లు రాని సర్వీస్‌లు 10,721
- ఇంకా జారీ కావాల్సిన బిల్లులు 3,194



హన్మకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్‌ వాడుకున్న వినియోగదారులకు జీరో బిల్లులు జారీ అయ్యాయి. ప్రతి నెల 15వ తేదీలోపు టీఎస్‌ ఎన్పీడీసీఎల్‌ మీటర్‌ రీడింగ్‌ నమోదు చేసి విద్యుత్‌ బిల్లులు, నోటీసు జారీ చేస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం మార్చి నెల నుంచి గృహజ్యోతి పథకం అమలు చేస్తుండడంతో ఈ మాసానికి ప్రత్యేకత ఉంది. రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ సరఫరా చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్‌ హామీ ఇచ్చింది. వాగ్దానం మేరకు అధికారంలోకి వచ్చిన అనంతరం గృహజ్యోతి పథకాన్ని మార్చి నెల నుంచి అమలు చేస్తున్నట్లు ప్రకటించి అర్హులకు జీరో బిల్లులు జారీ చేసింది. కాగా, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న తెల్లరేషన్‌ కార్డు వినియోగదారులకు మొదటి విడతలో మార్చి నెలలో జీరో బిల్లులు జారీ సింది. 200 యూనిట్లలోపు విద్యుత్‌ వినియోగించుకుంటే బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదు.



పెండింగ్‌లో 3,194 సర్వీస్‌ల బిల్లులు..

ఉమ్మడి వరంగల్‌ జిల్లాలో మొత్తం 12,03,156 గృహ విద్యుత్‌ వినియోగదారులున్నారు. ఇందులో మొదటి విడతలో అర్హత సాధించిన గృహజ్యోతి సర్వీస్‌లు 4,50,923 ఉన్నాయి. ఇందులో 4,47,729 సర్వీస్‌లకు బిల్లులు జారీ అయ్యాయి. 4,37,008 మంది విద్యుత్‌ వినియోగదారులు 200 లోపు యూనిట్లు విద్యుత్‌ వినియోగించడంతో వీరికి జీరో బిల్లులు జారీ చేశారు. గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి 200 యూనిట్లకు పైగా విద్యుత్‌ వినియోగించుకున్న 10,721 మంది వినియోగదారులకు సాధారణ బిల్లులు జారీ అయ్యాయి. 200 యూనిట్లకు పైగా విద్యుత్‌ వాడుకున్న వీరు బిల్లులు చెల్లించాల్సిందే. ఉమ్మడి వరంగల్‌ జిల్లాలో ఇంకా 3,194 సర్వీస్‌ల బిల్లులు జారీ కావాల్సి ఉంది. ఇందులో అత్యధికంగా భూపాలపల్లి సర్కిల్‌లో 3156 సర్వీస్‌లకు బిల్లింగ్‌ కాలేదు. మహబూబాబాద్‌లో ఆరు సర్వీస్‌లు, వరంగల్‌ జిల్లాలో 32 సర్వీస్‌లకు బిల్లులు జారీ చేయాల్సి ఉంది. హనుమకొండ, జనగామ జిల్లాలో గృహజ్యోతి పథకంలోని అన్ని సర్వీస్‌లకు బిల్లులు జారీ అయ్యాయి.

జీరో బిల్లు రాని అర్హులకు మరో అవకాశం..

జీరో బిల్లు రాని, తెల్ల రేషన్‌ కార్డు కలిగిన వినియోగదారులు తమ వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. రేషన్‌ కార్డు, ఆధార్‌ కార్డు, ఫోన్‌నంబర్‌, విద్యుత్‌ సర్వీస్‌ కనెక్షన్‌ నంబర్‌ వివరాలతో కూడిన ప్రజాపాలన దరఖాస్తును గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రజా పరిషత్‌ కార్యాలయంలో, పట్టణాలు–నగరాల్లో మున్సిపల్‌ కార్యాలయాల్లో అందించాల్సి ఉంటుంది. వీరి వివరాలను ఆయా కార్యాలయాలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌ పంపిణీ సంస్థలకు పంపగానే వెంటనే వినియోగదారుడి ఫోన్‌ నంబర్‌కు జీరో బిల్లు మెసేజ్‌ వెళ్తుంది. జీరో బిల్లుకు సంబంధించిన రాయితీ మొత్తాన్ని ప్రభుత్వం విద్యుత్‌ పంపిణీ సంస్థలకు చెల్లిస్తుంది. ఈ మేరకు విద్యుత్‌ పంపిణీ సంస్థ ప్రతి నెల 20న జీరో బిల్లు రాయితీకి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి పంపుతాయి. 200 యూనిట్ల తర్వాత ఒక్క యూనిట్‌ అధికంగా వినియోగించినా విద్యుత్‌ వినియోగదారుడు మొత్తం బిల్లు చెల్లించాలి. 200 వరకు మాత్రమే జీరో బిల్లు వస్తుంది. 201 నుంచి జీరో బిల్లు రాదు. ఒక్క యూనిట్‌ అదనంగా విద్యుత్‌ వినియోగించినా మొత్తం యూనిట్లకు బిల్లు చెల్లించాలి.

వినియోగదారుల వివరాలు..

జిల్లా	మొత్తం కన్సూమర్స్‌	గృహజ్యోతి కన్సూమర్స్‌	బిల్లుల జారీ	జీరో బిల్లుల	జీరో బిల్లు రాని అర్హులు
హనుమకొండ	3,45,302	1,02,156	102156	98464	3692
వరంగల్‌	2,86,156	1,02,836	102804	99426	3378
భూపాలపల్లి, ములుగు	93,257	77250	74094	72638	1456
జనగామ	1,69,375	78655	78655	77822	833
మహబూబాబాద్‌	2,09,066	90026	90020	88658	1362

కోర్టులను సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కోర్టు ఎదుట జిల్లా న్యాయమూర్తులతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు





హనుమకొండ సబ్‌ కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ అలోక్‌ ఆరాధే, భద్రకాళి ఆలయంలో ప్రధాన న్యాయమూర్తికి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ అధికారులు

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ అలోక్‌ ఆరాధే
- వరంగల్‌ ఏసీబీ, హనుమకొండ సబ్‌ కోర్టులు ప్రారంభం

వరంగల్‌ లీగల్‌ : జిల్లాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులను సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ అలోక్‌ ఆరాధే అన్నారు. శనివారం వరంగల్‌, హనుమకొండ జిల్లాల కోర్టు ప్రాంగణాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్‌ ఏసీబీ ప్రత్యేక కోర్టు, హనుమకొండ సబ్‌ కోర్టు (సీనియర్‌ సివిల్‌ జడ్జి), ఉభయ జిల్లా ఈ–సేవా కేంద్రం, న్యాయస్థానాల పూర్వ రికార్డుల నిక్షిప్తం కోసం డిజిటలైజేషన్‌ కేంద్రాన్ని రాష్ట్రంలోనే తొలిసారి ఇక్కడ పైలట్‌ ప్రాజెక్ట్‌గా ప్రారంభించినట్లు ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన ఏసీబీ కోర్టు ఉమ్మడి వరంగల్‌, ఖమ్మం జిల్లాల పరిధిలోకి వర్తిస్తుందని (8 జిల్లాలు), ప్రస్తుతానికి ఈకోర్టు పరిధిలోకి 152 కేసులు బదిలీ చేశామని హైకోర్టు జడ్జి, ఉభయ జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్‌ కె.లక్ష్మణ్‌ తెలిపారు. దేశంలో పెండింగ్‌ కేసులు పెద్ద సమస్యని, ఇప్పుడున్న కేసులను ఉన్న పలంగా పరిష్కరించుకోవాలంటే కనీసం 300 సంవత్సరాలు పడుతుందని, అందుకే ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలు ఎంచుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ ఎస్‌.రాజేశ్వర్‌రావు అన్నారు. 'ఈ నేల బిడ్డగా వరంగల్‌, గోవిందరావుపేట, మహబూబాబాద్‌ ప్రాంతాల్లో చదువుకున్న నేను 30 సంవత్సరాల అనంతరం వరంగల్‌ కోర్టు ప్రాంగణానికి రావడం సంతోషంగా ఉందని' జస్టిస్‌ రాజేశ్వర్‌రావు అన్నారు. డిజిటలైజేషన్‌ కేంద్రాన్ని యువ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని జస్టిస్‌ వినోద్‌కుమార్‌ సూచించారు. ఉభయ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రాధాదేవి, కృష్ణమూర్తి, బార్‌ అసోసియేషన్ల అధ్యక్షులు ఆనంద్‌మోహన్‌, శ్యాంసుందర్‌రెడ్డి, బార్‌ కౌన్సిల్‌ సభ్యులు జయాకర్‌, జనార్దన్‌, యాకస్వామి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ అలోక్‌ ఆరాధే.. భద్రకాళి ఆలయంలో పూజలు నిర్వహించారు.

హైకోర్టు చీఫ్‌ జస్టిస్‌ను కలిసిన కలెక్టర్లు, సీపీ

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ అలోక్‌ ఆరాధేకు హనుమకొండ, వరంగల్‌ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్‌, సీపీ అంబర్‌ కిశోర్‌ఝా స్వాగతం పలికారు. అనంతరం చీఫ్‌ జస్టిస్‌.. జిల్లా కోర్టు ప్రాంగణంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

కష్టపడే వారికి ఉద్యోగావకాశాలు మెండు

- వరంగల్‌ పోలీస్‌ కమిషనర్‌ అంబర్‌ కిశోర్‌ ఝా



నియమాక పత్రం అందజేస్తున్న సీపీ అంబర్‌ కిశోర్‌ఝా

విద్యారణ్యపురి : కష్టపడి పని చేసే వారికి ఉద్యోగావకాశాలు మెండుగా లభిస్తాయని వరంగల్‌ పోలీస్‌ కమిషనర్‌ అంబర్‌ కిశోర్‌ఝా అన్నారు. శనివారం వరంగల్‌ పోలీస్‌ కమిషనరేట్‌ ఆధ్వర్యంలో టీఎంఐ ఫౌండేషన్‌ సహకారంతో హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభమవుతుందన్నారు. అలాగే, యువత ఖాళీగా ఉండకుండా తమ విద్యార్హతలను బట్టి తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా వచ్చిన అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. వచ్చిన ఉద్యోగంలో తమ ప్రతిభను కనబర్చడం ద్వారా యువత తమ లక్ష్యాలు చేరుకోవచ్చన్నారు. ప్రపంచంలో ఎంతోమంది మేధావులు, వ్యాపారులు వారికి లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలు చేరుకున్నారని గుర్తుచేశారు. అలాంటివారిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకుసాగాలని కోరారు. కార్యక్రమంలో సెంట్రల్‌ జోన్‌ డీసీపీ అబ్దుల్‌ బారి, టీఎంఐ ఫౌండేషన్‌ చైర్మన్‌ మురళీధరన్‌, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, తిరుమల్‌, ఇన్‌స్పెక్టర్లు సతీష్‌, సంజీవ్‌, సత్యనారాయణరెడ్డి, షుకూర్‌, కేడీసీ ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ రాజారెడ్డి, ఫౌండేషన్‌ ప్రతినిధి కృష్ణ తోపాటు వివిధ కంపెనీల హెచ్‌ఆర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

ఈజాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించింది. ఇరువైకి పైగా వివిధ కంపెనీల హెచ్‌ఆర్‌లు వచ్చి అభ్యర్థులకు సంబంధించిన విద్యార్హతలు బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపిక చేసిన అనంతరం సీపీ అంబర్‌కిషోర్‌ఝా చేతులమీదుగా అభ్యర్థులకు ఉద్యోగ నియమాక పత్రాలు అందజేశారు.

'ఇంటర్‌ స్పాట్‌' బహిష్కరణ

- సీఈలుగా నియమించాలని మోడల్‌ స్కూల్‌ అధ్యాపకుల ఆందోళన



ఆందోళన చేస్తున్న మోడల్‌ స్కూల్‌ అధ్యాపకులు

విద్యారణ్యపురి : హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో ఇంటర్మీడియట్‌ జవాబు పత్రాల మూల్యాంకనం మొదటిదశ శనివారం ప్రారంభమైంది. ఇంగ్లిష్‌, మ్యాథ్స్‌, పొలిటికల్‌ సైన్స్‌, తెలుగు, హిందీ సబ్జెక్టుల జవాబుపత్రాల మూల్యాంకనానికి ఏఈలుగా నియమితులైన అధ్యాపకులు రిపోర్టు చేశారు. ఏఈలుగా ఉండే అధ్యాపకుల సంఖ్యను బట్టి ఒక్కో బోర్డుకు ఒక్కో చీఫ్‌ ఎగ్జామినర్‌(సీఈ)ను నియమిస్తారు. అయితే చీఫ్‌ ఎగ్జామినర్లుగా తమను నియమించడంలో అవకాశం ఇవ్వడం లేదని నిరసిస్తూ ఇంటర్‌ స్పాట్‌ కేంద్రం వద్ద ఆయా సబ్జెక్టుల మోడల్‌ స్కూల్‌ అధ్యాపకులు ఆందోళనకు దిగారు. వాల్యుయేషన్‌ చేయకుండా నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్‌ కళాశాలల్లో కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేసిన వారిని రెగ్యులరైజ్‌ చేశారని, వారికే చీఫ్‌ ఎగ్జామినర్లుగా అధికారులు అవకాశం ఇస్తూ ఇంటర్‌బోర్డు సీఈలుగా నియమించిన మోడల్‌ స్కూల్‌ అధ్యాపకులకు మాత్రం ఇక్కడి క్యాంపు అధికారులు అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. బోర్డు ఆదేశాలను కూడా అధికారులు పాటించటంలేదని వివరించారు. ఈమేరకు స్పాట్‌ను బహిష్కరించి ఆందోళనకు దిగారు. సీఈలుగా ఎంత మంది అవసరమో మిగతా అధ్యాపకులకు ఇచ్చిన రేషియోలో తమకు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్‌ చేశారు. ఈ ఆందోళన విషయం ఇంటర్‌ బోర్డు అధికారుల దృష్టికి సైతం వెళ్లింది. మొదటి రోజు వందమందికి పైగా మోడల్‌ స్కూల్‌ అధ్యాపకులు స్పాట్‌విధులను బహిష్కరించడంతో క్యాంపు ఆఫీసర్‌ గోపాల్‌, ఏసీఓ జనరల్‌–1 ధర్మేంద్ర మాట్లాడుతూ.. రేషియో ఆధారంగానే సీఈలుగా కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

70 శాతం ప్రభుత్వ, 30 శాతం ఇతరులకు..

ఏఈలు, సీఈలుగా ప్రభుత్వ జూనియర్‌ కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులకు 70శాతం, మోడల్‌ స్కూల్‌, సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు 30శాతం కేటాయిస్తారని ఇంటర్‌ స్పాట్‌ వాల్యుయేషన్‌ కేంద్రం ఏసీఓ జనరల్‌–1 ధర్మేంద్ర వివరణ ఇచ్చారు. ప్రభుత్వ జూనియర్‌ కళాశాలల్లో కాంట్రాక్టు లెక్చరర్లు 10 నుంచి 15ఏళ్ల సర్వీస్‌ ఉన్న వారు రెగ్యులర్‌ అయినందున వారి జీరో సర్వీస్‌గా లెక్కిస్తారన్నారు. అయితే సర్వీస్‌ ఉండి గతంలో సీఈలు, ఏఈలుగా పనిచేశారన్నారు.ఇంటర్‌ స్పాట్‌కు రేషియో ప్రకారమే ఏఈలుగా, సీఈలుగా కేటాయిస్తామని తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్‌

REAL ESTATE

■ మీరు ప్లాట్లు /అపార్ట్మెంట్లు / ఇల్లు అమ్మాలనుకుంటున్నారా / ఎక్కడైనా కొనాలనుకుంటున్నారా ? ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించండి. రామారావు 9866722861. [WA-13920]

వ్యవసాయ భూమి అమ్మబడును

■ వంగపహాడ్‌ గ్రామ శివారులో 1 ఎకరా 8 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి గలదు. పట్టా పాస్‌ పుస్తకంతో పాటు, బావి, దారి సౌకర్యాలు వున్నాయి. సంప్రదించాల్సిన నెంబర్లు. 9948302608, 9346302051. [W-1264812]

PLOT FOR SALE

■ GWMC & KUDA అప్రూవ్డ్‌ లే అవుట్‌ చింతగట్టు హన్మకొండలో అన్ని అభివృద్ధి పనులతో ప్లాట్లు అమ్మబడును, కేవలం 15000/-లకు గజం మాత్రమే. వివరాలకు సంప్రదించండి. 9849992488. [W-1264855]

■ మామునూర్‌లో కుడా లే అవుట్‌ రెండు దిశలా వారసస్త్ర నుండి మరియు జ్యోతి భాపులే ఆశ్రమ పాఠశాల పక్క నుండి 800 మీటర్ల దూరంలో పెన్షన్‌పురా దాంబర్‌ రోడ్డుపై సౌత్‌ ఫేసింగ్‌ 263, 228 అమ్మకానికి 9032111600. [W-1264856]

■ 5 లక్షలకే DTCP & Rero అప్రూ॥ ప్లాట్లు, కాంపౌండ్‌ వాల్‌, క్లబ్‌హౌస్‌ పార్క్‌, స్విమ్మింగ్‌ పూల్‌, డ్రైనేజీ, రోడ్లు, ఎలక్ట్రిసిటీ సకల సదుపాయాలు, జనగామ సమీపంలో. ఫోన్‌: 9100945606 [H-799777]

HOUSE FOR SALE

■ హన్మకొండ సుబేదారి మెయిన్‌ రోడ్డులో మంచి కిరాయిలతో ఉన్న G+3 బిల్డింగ్‌ 355 Sq.yards గల కమర్షియల్‌ బిల్డింగ్‌ అమ్మబడును. సెల్‌: 9866071830, 9502267322. [W-1220899]

SERVICES

■ హౌస్‌, ప్లాట్లు, వ్యవసాయ భూములు మార్టిగేజ్‌ చేసుకొని అమౌంట్‌ ఇప్పించబడును. Cibil అవసరం లేదు. సెల్‌: 8790379618. [WA-7298]

■ హౌస్‌, ప్లాట్లు, వ్యవసాయ భూములు మార్టిగేజ్‌ చేసుకొని అమౌంట్‌ ఇప్పించబడును. Cibil అవసరం లేదు. సెల్‌: 7842279342. [WA-7297]

■ మీరు కోర్టు కేసులతో బాధపడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS. L.B.Nagar, Hyd.7893011777 [HA-1563]

CHANGE OF NAME

■ I, the undersigned GOUSIYA BEGUM, W/o. Ahmed Miyan, R/o. H.No. 5-2-66/1, Bokkala gadda, Hanumakonda, Warangal, Hanumakonda, T.S- 506001, India have changed by name to GHOUSIA BEGUM and solemnly declare. [W-1264909]

■ I, the undersigned AHMED MOHAMMED, S/o. Fakeer Sahab, R/o. H.No. 5-2-66/1, Bokkala gadda, Hanumakonda, Warangal, Hanumakonda, T.S- 506001, India have changed by name to AHMED MIYAN and solemnly declare. [W-1264910]

అద్భుత అవకాశం

■ రోజుకి 5000 నుండి 50 వేల వరకు సంపాదించుకొని అద్భుత అవకాశం. విద్యార్థులు, గృహిణిలు, రిటైర్‌ పర్సన్స్‌, LIC ఏజెంట్స్‌, రియల్‌ ఎస్టేట్స్‌, మార్కెటింగ్‌ పర్సన్స్‌ మొ॥. 9848214521. [W-1221000]

మినరల్‌ వాటర్‌ మిషన్స్‌ (R.O)

■ హాస్టల్‌లకు, పరిశ్రమలకు, గ్రామాలకు కూల్‌ మిషన్స్‌, వాటర్‌ ప్లాంట్‌ మిషన్స్‌ (R.O) లభించును. కెమికల్స్‌, ఫిల్టర్‌, etc. K.K.ఆక్వా. సెల్‌: 7306888555, 8121026555. [WA-2217]

OLD AGE HOME

■ స్టార్‌ ఓల్డ్‌ ఏజ్‌ హోమ్‌/ హోంకేర్‌ సర్వీస్‌: 24 గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి, ఇంటి, వంట పని చేయుటకు మీ ఇంటివద్దకే అనుభవం గల వర్కర్లని స్త్రీ/పు॥లను పంపించగలము. సెల్‌: 8186926067, 8977263124. [W-1220996]

BUSINESS OFFER

■ మీ బంగారం తాకట్టులో ఉందా! వడ్డీ చెల్లించలేకపోతున్నారా! ఎటువంటి ఫైనాన్స్‌లో ఉన్నా బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్‌ ధరకే కొనబడును. ఫోన్‌: 9550606222. [H-787738]

4 లైన్ల క్లాసిఫైడ్‌ ప్రకటన 260/-రూ॥ అదనపు లైను 60/- రూ॥ మాత్రమే 5% GST అదనము

WANTED

■ Male or Female Computer Operator/ Receptionist, Accountant, Spares incharge, Fresher/ Experienced. For Select Bajaj Show Room, Hanamkonda, Cell: 8790922005 [WA-2306]

■ GNM నర్సులు, మెడికల్‌ షాప్‌ సేల్స్‌మెన్స్‌ & LAB టెక్నీషియన్స్‌ అనుభవం గలవారు కావలెను. సంప్రదించండి: గార్డియన్‌ హాస్పిటల్‌, ములుగు "X" రోడ్‌, వరంగల్‌ 12 to 2PM. [WA-0364]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్‌ టైం మాన్యువల్‌ రైటింగ్‌ వర్క్‌ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్‌ కలవు. మీ పేరు, అడ్రస్‌ కాల్‌ / వాట్సప్‌ చేయగలరు. 90596 63584, 95026 15217. [M-1233886]

■ Wanted Paediatrician, ENT Surgeon, Hospital Administrator, Marketing Manager For Sri Ram Multi Speciality Hospital - Ongole. Whatsapp C.V ✆ 98495 95190 [O-192111]

■ త్రివేణి హోంకేర్‌ హైదరాబాద్‌ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్‌ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీతం: 18k. ఫోన్‌: 9160900024 / 9640400073. [H-799854]

■ ప్రముఖ కంపెనీలో వర్క్‌ ఫ్రమ్‌ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15-25 వేలు. మీ పేరు, అడ్రస్‌ కాల్‌ / వాట్సప్‌ చేయగలరు. సంప్ర. 95027 12418, 90306 12463. [M-1233892]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి

హన్మకొండ : 9010144453
వరంగల్‌ : 9705748198
నర్సంపేట : 9553955722
జనగామ : 9951602871
మహబూబాబాద్‌ : 9010144453
పరకాల : 9010299096
జయశంకర్‌ భూపాలపల్లి : 9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని విశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సైన్స్‌ అండ్‌ టెక్నాలజీలో దూసుకెళ్తున్నాం



కాన్వకేషన్‌ పత్రం అందజేస్తున్న అతిథులు





మాట్లాడుతున్న ప్రొఫెసర్‌ అనిల్‌ సహస్ర బుద్ధె, గౌరవ డాక్టరేట్‌ అందుకుంటున్న చంద్రబోస్‌, చిత్రంలో అనిల్‌ సహస్ర బుద్ధె, ఎ.వరదారెడ్డి

- కఠోర శ్రమతోనే కలల సాకారం
- ప్రొఫెసర్‌ అనిల్‌ సహస్ర
- ఎస్సార్‌ యూనివర్సిటీలో ఘనంగా స్నాతకోత్సవం
- డిగ్రీలు, పీహెచ్‌డీల ప్రదానం

హసన్‌పర్తి : సైన్స్‌ అండ్‌ టెక్నాలజీలో ముందుకు దూసుకెళ్తున్నామని ఎగ్జిక్యూటివ్‌ కమిటీ నేషనల్‌ అసెస్మెంట్‌ అండ్‌ అక్రిడేషన్‌ కౌన్సిల్‌ చైర్మన్‌ ప్రొఫెసర్‌ అనిల్‌ సహస్ర బుద్దె అన్నారు. చంద్రయాన్‌, థోరియం రియాక్టర్లు, వందేభారత్‌ రైలు ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. శనివారం నగర శివారులోని ఎస్సార్‌ యూనివర్సిటీలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అనిల్‌ సహస్ర బుద్దె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠోర శ్రమతోనే కలలు సాకారమవుతాయని, విద్యార్థులు నూతన ఆవిష్కరణాల వైపు దృష్టి సారించాలన్నారు. ఎన్‌ఈపీ 2020 పాలసీ ఇండియన్‌ ఎడ్యుకేషన్‌ పాలసీలో మార్పులు తెస్తోందన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. విలువ ఆధారిత విద్యనందించడమే లక్ష్యంగా నేషనల్‌ ఎడ్యుకేషన్‌ పాలసీని రూపొందించినట్లు చెప్పారు. ఎస్‌డీజీ, ఎన్‌ఈటీఎఫ్‌, పీఎంకేవీవై, ఎస్‌ఎస్‌డీసీ, ఎస్‌ఎస్‌ఎం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా సాంతికే నైపుణ్యాలు అందుతున్నాయని తెలిపారు. ఎస్సార్‌ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యకు మారుపేరుగా పేర్కొన్నారు. ఎస్సార్‌ యూనివర్సిటీ వైస్‌ చైర్మన్‌ డాక్టర్‌ దీపక్‌ గార్గ్‌ మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని వివరించారు. ఎస్సార్‌ యూనివర్సిటీ చైర్మన్‌ ఎ. వరదారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ప్రముఖ సినీగేయ రచయిత సుభాష్‌ చంద్రబోస్‌, ఎస్సార్‌ యూనివర్సిటీ ప్రొ చాన్సలర్‌ మధుకర్‌రెడ్డి, ఎస్సార్‌ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ అర్చనారెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్‌ ప్రొఫెసర్‌ గురురావు,డాక్టర్‌ మహేష్‌, డాక్టర్‌ కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబోస్‌కు గౌరవ డాక్టరేట్‌ ప్రదానం

ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్‌కు ఎస్సార్‌ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ ప్రదానం చేసింది. యూనివర్సిటీలో శనివారం జరిగిన ప్రథమ స్నాతకోత్సవలో చైర్మన్‌ ఆఫ్‌ ఎగ్జిక్యూటివ్‌ కమిటీ నేషనల్‌ అసెస్మెంట్‌ అండ్‌ అక్రిడిటేషన్‌ కౌన్సిల్‌ ప్రొఫెసర్‌ అనిల్‌ సహస్ర బుద్దె చేతుల మీదుగా చంద్రబోస్‌ గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. చంద్రబోస్‌ మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాల తనను గౌరవ డాక్టరేట్‌తో గౌరవించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 'మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతోంది.. ఎదిగిన కొద్ది ఒదగమని' అనే పాట పాడి వినిపించారు.

అభివృద్ధికి నిధుల కేటాయింపు

- కొండాయిలో హైలెవల్‌ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన
- పంచాయతీరాజ్‌ శాఖ మంత్రి సీతక్క

ఏటూరునాగారం : ములుగు జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.300 కోట్లు కేటాయించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్‌, గ్రామీణ, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) తెలిపారు. ఏటూరునాగారం మండలంలోని కొండాయి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రూ.9.50 కోట్ల నిధులు మంజూరు చేయగా శనివారం మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో రవాణాను సులభతరం చేయడానికి దొడ్ల–కొండాయి మధ్య జంపన్నవాగుపై హైలెవల్‌ బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..తొమ్మిది నెలల క్రితం జంపన్నవాగు ఉప్పొంగి కొండాయి బ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణానికి, ఇల్లు కొటుకుపోయిన వారికి తనవంతు సాయంగా కృషి చేస్తానని మాట ఇచ్చానన్నారు. త్వరలోనే ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని ఆయా ప్రాంతాల ప్రజలకు సీతక్క హామీ ఇచ్చారు. వేసవిలో తాగునీటి కొరత తీర్చడానికి ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేసిందన్నారు. అనంతరం షాపెల్లి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌, బ్లాక్‌ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు, కొండాయి మాజీ సర్పంచ్‌ వెంకన్న, నాయకులు విజయకుమార్‌, బాలరాజు, గౌస్‌, ఆయూబ్‌, తదితరులు పాల్గొన్నారు.



బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క

అప్పుల బాధతో ఆటోడ్రైవర్‌ ఆత్మహత్య



నరేష్‌ (ఫైల్‌)

దేవరుప్పుల: అప్పుల బాధతో ఆటోడ్రైవర్‌ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం రాత్రి జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెంలో చోటుచేసుకుంది. ఎస్సై ఎస్‌.చెన్నకేశవుల కథనం మేరకు.. కామారెడ్డిగూడెంకు చెందిన పులిపంపుల నరేష్‌(30) ఆటోడ్రైవర్‌గా జీవనం గడుపుతున్నాడు. ఇటీవల కిరాయిలు సరిగా దొరక్క ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నరేష్‌ తన ఇద్దరి పిల్లల స్కూల్‌ ఫీజులు సైతం కట్టలేని పరిస్థితి నెలకొనడంతో మానసికంగా కుంగిపోయాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం భార్య విజయ దేవరుప్పుల సంతలో కూరగాయలు కొనుక్కురావడానికి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సయమం చూసి నరేష్‌ ఉరివేసుకున్నాడు. సంత నంచి ఇంటికి చేరిన భార్య.. భర్త ఉరేసుకున్న తీరును చూసి ఒక్కసారిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి చూసే సరికి అప్పటికే నరేష్‌ మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఐదుగురి రిమాండ్‌



జైలులో నిందితులు

గోవిందరావుపేట : వన్యప్రాణుల వేట కోసం కరెంట్‌ తీగలు అమర్చి ఒకరి మృతికి కారణమైన ఐదుగురిని రిమాండ్‌కు తరలించినట్లు పస్రా సీఐ శంకర్‌ తెలిపారు. ఈమేరకు శనివారం పస్రా పోలీస్‌ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మండలంలోని దుంపెల్లిగూడెం గ్రామంలో గత నెల 12వ తేదీన వన్యప్రాణుల వేట అమర్చిన కరెంట్‌ తీగలు తగిలి అదే గ్రామానికి చెందిన పిండి రమేష్‌ మృతి చెందాడు. ఈ విషయంలో అప్పటి ఎస్సై షేక్‌ మస్తాన్‌ కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన సీఐ శంకర్‌ ఈ ప్రమాదానికి కారణమైన ఐదుగురు ఏర్రబోయిన అశోక్‌, పన్నాల శ్రీనివాస్‌ రెడ్డి, నద్దునూరి కోటయ్య, నద్దునూరి సందీప్‌, అజ్మీరా స్వామిని ములుగు కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌ నిమిత్తం ఖమ్మం జైలుకు తరలించామని సీఐ తెలిపారు.